# సరోజనమ్మ గుట్టను అభివృద్ధి చేస్తాం

• ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, జనవరి 5 : సరోజనమ్మ గుట్టను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల గ్రామంలో ఉన్న సరోజనమ్మ గుట్ట జాతరలో చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుట్ట అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గుట్టపై భక్తుల కోసం వసతి సౌకర్యాలు, ఆలయ ప్రాంగణం విస్తరణతో పాటు తదితర కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఇప్పటికే ఆలయం వరకు సీసీరోడ్డు ఏర్పాటు చేశామన్నారు. అమ్మవారు భక్తులను, గ్రామప్రజలను చల్లగా చూడాలని ఆయన కోరుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రవీందర్‌రెడ్డి, సుచరితకొమురయ్య, మాజీ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, నాగిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



సరోజనమ్మ గుట్టపై అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, పక్కన చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి

## క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజలు

సంగారెడ్డి, జనవరి 5: ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతాప్రభాకర్ ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పూజలు చేసి ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. అర్చకులు వరదాచార్యులు ఎమ్మెల్యే చింతాప్రభాకర్‌ను కలిసి వేద పండితుల వేదమంత్రోచ్ఛరణలతో ఆశీర్వచనలు అందజేశారు. ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేసి ప్రసాదాలు ఇచ్చారు.



క్యాంపు కార్యాలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే చింతాప్రభాకర్

## ఉద్యోగులకు విరమణ తప్పని సరి

సంగారెడ్డి, జనవరి 5 : ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదని ఎస్పీ రూపేశ్ అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డు కృష్ణను ఎస్పీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుశాఖకు అనుబంధంగా ఉన్న స్వచ్ఛంద సంస్థ హోంగార్డు వృత్తిలో భర్తీ అయి, ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ పోలీసుస్టేషన్లలో, టెలిఫోన్‌శాఖ, కమ్యూనికేషన్‌లలో విధులు నిర్వహించి, 35సంవత్సరాలుగా సేవలందించడం గొప్ప విషయమన్నారు. విరమణ అనంతరం పోలీసుశాఖ వారి కుటుంబానికి ఎల్లవేళలా సహాయ, సహకారం అందిస్తాదని ఎస్పీ అన్నారు. కార్యక్రమంలో హన్మిరెడ్డి, హోంగార్డు కుటుంబ సభ్యులు, హోంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.



శాలువా కప్పి జ్ఞాపికను అందజేసిన ఎస్పీ రూపేశ్

## విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలు పెంచాలి

న్యాల్‌కల్, జనవరి 5 : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి మారుతీరాథోడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని మిర్జాపూర్(బి), న్యాల్‌కల్ గ్రామాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భాషా, గణితశాస్త్రంలో చదవడం, రాయడంలో ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలన్నారు.

## దానంపల్లిలో శివాజీ విగ్రహావిష్కరణ

అందోల్, జనవరి 5: ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆదర్శప్రాయుడని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత ముందుండాలని మల్లయ్యగిరి దేవులమండి పీఠాధిపతి బసవలింగ అవదూత మహారాజ్ అన్నారు. మండలంలోని దానంపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించి, విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత హిందూ ధర్మపరిరక్షణకు కృషి చేస్తూ.. సమాజంలో మార్పు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో బజరంగ్‌దళ్ ధర్మప్రచార కన్వీనర్ సుభాశ్‌చందర్, ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా ప్రముఖ్ విష్ణువర్ధన్‌రెడ్డి, హిందూ సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బసవలింగఅవదూత్ మహారాజ్

## అనుమతుల్లేని దవాఖానలు సీజ్

సంగారెడ్డి, జనవరి 5 : అనుమతుల్లేకుండా నడుస్తున్న పలు ప్రైవేటు దవాఖానలను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి గాయత్రీదేవి సీజ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని పలు ప్రైవేట్ దవాఖానలు, డయాగ్నోస్టిక్ సెంటర్లను తనిఖీ చేశారు. మోతీమహల్ టాకీస్ రోడ్డులోని లిమ్రా క్లినిక్, ఎస్‌ఎస్ డయాగ్నోస్టిక్స్, ఎస్వీ డయాగ్నోస్టిక్స్ అనుమతుల్లేకుండా నడుస్తున్నాయని గుర్తించి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనుమతుల్లేకుండా ఎవరైనా క్లినిక్, డయాగ్నోస్టిక్స్ సెంటర్లు నడిపిస్తే వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# బ్లాక్ మార్కెట్‌పై నిఘా పెంచాలి

### సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 5 : చౌకధర దుకాణాల బియ్యం బ్లాక్ మార్కెటింగ్ కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా పౌర సరఫరాల అధికారులు, డీఆర్డీవో, డీసీవో తదితరులతో కలెక్టర్ సమావేశమయ్యారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు, ఏర్పాటు చేసిన సెంటర్లు, గన్నీ బ్యాగుల వివరాలు, రేషన్‌కార్డుల పెండింగ్, రైస్ మిల్లింగ్ కెపాసిటీ, మిల్లర్ల వివరాలు, సీఎంఆర్ డెలివరీ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చౌకధర దుకాణాల బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలకుండా గట్టి నిఘా పెంచాలన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ పెంచి రెగ్యులర్‌గా విస్తృతమైన తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

మిల్లర్లు త్వరితగతిన కస్టం మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు వానాకాలం-వానకాలానికి సం బంధించి 96శాతం సీఎంఆర్ పూర్తయిందని, యాసంగికి సంబంధించి 31శాతం పూర్తయిందని పౌర సరఫరాల అధికారులు వివరించారు. సమావేశంలో డీసీవో వనజ, సివిల్ సప్లై డీఎం సుగుణబాయ్, డీఆర్డీవో శ్రీనివాసరావు, డీసీవో తుమ్మ ప్రసాద్, అదనపు పీడీ సూర్యారావు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్‌లో కౌన్సిల్ సమావేశం

అమీన్‌పూర్, జనవరి 5: అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. కమిషనర్ జ్యోతిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైస్ చైర్మన్ నందారం నర్సింహాగౌడ్, కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొని ఏజెండాలో పొందుపరిచిన అంశాలు అన్నింటినీ తీర్మానించి ఆమోదించారు. వివిధ అభివృద్ధి పనులకు మున్సిపల్ సాధారణ నిధుల నుంచి రూ. 2.98 కోట్లను మౌలిక సదుపాయాల నిర్వహణ, రోడ్లు, శానిటేషన్, నిర్వహణ ఖర్చులు, హరితహారం ప్రతిపాదనలతో పనులను చేపట్టేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు తమ వార్డుల్లో ఉన్న రోడ్లు, యూజీడీ, నీటి సరఫరా పైప్‌లైన్‌కి సంబంధించిన పనులను చైర్‌పర్సన్ దృష్టికి తీసుకొచ్చారు. ఆ పనులను వెంటనే పూర్తి చేయాలని చైర్మన్ పాండురంగారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత తనతో పాటు కౌన్సిల్ సభ్యులు అందరికీ ఉందని, తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని చైర్‌పర్సన్ సభ్యులను కోరారు. సమావేశంలో మేనేజర్ మోహన్, మున్సిపల్ ఏఈ ప్రవీణ్, ఆర్వో వెంకట రామయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంజన్ కుమార్, జలమండలి అధికారి శంకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### అదనపు కలెక్టర్ మాధురి

చౌటకూర్, జనవరి 5: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ మాధురి అన్నారు. అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాల అమలులో భాగంగా శుక్రవారం మండల కేంద్రం చౌటకూర్‌లో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆమె జడ్పీ సీఈవో ఎల్లయ్యతో కలిసి పరిశీలించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు నిరాటకంగా అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి దరఖాస్తులను స్వీకరించి, రశీదులను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఈశ్వరిరాణి, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మీ, ఏవో చైతన్య, ఎంపీఈవో శ్రీకాంత్‌గౌడ్, సర్పంచులు కొల్కూరి వీరమణిమొగులయ్య, సీడీసీ మాజీ చైర్మన్ సుభాష్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వర్కల రమేశ్, మాజీ ఉప సర్పంచ్ కలాలి రామాగౌడ్, నాయకులు సార గోవర్ధన్ ముదిరాజ్, నరేందర్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, ఎండీ కైసర్, అబేదీహుస్సేన్, పార్కల రాంరెడ్డి పాల్గొన్నారు.



లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ మాధురి, జడ్పీ సీఈవో ఎల్లయ్య



## న్యాయవాదుల క్లర్క్స్ నూతన కార్యవర్గం నియామకం

సంగారెడ్డి, జనవరి 5 : సంగారెడ్డి జిల్లా కోర్టు నందు న్యాయవాదుల క్లర్క్స్ అధ్యక్షుడిగా 3వ సారి గొల్లచెన్ను భిక్షపతి నియమితులయ్యారు. ఉపాధ్యక్షుడిగా టి. సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా యండి. నవాజ్‌ఖాన్, సంయుక్త కార్యదర్శిగా యన్. కృష్ణ, కోశాధికారిగా, జి.కృష్ణ, సలహాదారులుగా కే.ప్రభాకర్‌రావు, కార్యవర్గ సభ్యులుగా ఎండీ. జహంగీర్, ఎండీ. సర్దార్, టి.ప్రవీణ్, డి.రాజు, బి.వినోద్‌ను ఎన్నుకున్నారు.

## న్యాయం చేయాలి

చేగుంట, జనవరి 5: పెండ్లి బృందంపై కారుతో దాడి చేసి ఓ యువతి మృతికి, మరో ఐదుగురిని గాయాలపాలు చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని, మృతి చెందిన రమ్య కుటుంబానికి న్యాయం చేయాలని బాధిత కుటుంబసభ్యులు డిమాండ్ చేశారు. వడ్డెర కాలనీ వద్ద 44వ జాతీయ రహదారిపై శుక్రవారం సుమారు గంటపాటు ధర్నా చేశారు. చేగుంట మండలం రెడ్డిపల్లి కాలనీలో గురువారం వడ్డె వెంకటి కూతురు స్వాతి వివాహం జరుగగా, సాయంత్రం అత్తగారి ఇంటికి నూతన వధువును సాగనంపే సమయంలో వడ్డె నరేందర్ పాత కక్షలతో పెండ్లి బృందంపైకి కారు తోలడంతో ఉప్పు రమ్య(20) మృతి చెందగా ఉప్పు దుర్గయ్య, సంపంగి యాదగిరి, ఉప్పు సుజాత, బబ్బులు, యాదగిరికి గాయాలయ్యాయి. కాగా, రమ్య మృతికి కారణమైన వడ్డె నరేందర్‌ను అప్పగించాలని డిమాండ్ చేస్తూ కుటుంబసభ్యులు, బంధువులు హైవేపై బైఠాయించారు.

**నిందితుడిపై మర్డర్ కేసు నమోదు**

**– తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి**

పాతకక్షలతో విచక్షణారహితంగా కారు నడిపించి ఒకరు మృతి, ఐదుగురికి గాయాలైన ఘటనలో నిందితుడు ఉప్పు నరేందర్‌పై మర్డర్ కేసు నమోదు చేశాం. పారిపోయిన నరేందర్‌ను పట్టుకోవడానికి రెండు బృందాలు ఏర్పాటు చేశాం. సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా పట్టుకొని రిమాండ్‌కు తరలిస్తాం.

## కార్పొరేటర్ పుట్టినరోజు వేడుకలు

రామచంద్రాపురం, జనవరి 5 : ఆర్సీపురం డివిజన్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ పుట్టినరోజు వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఆర్సీపురంలోని పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ పుష్పానగేశ్‌కు బీఆర్‌ఎస్ శ్రేణులు సన్మానించి కేక్‌కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.



కార్పొరేటర్ పుష్పానగేశ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్‌ఎస్ యువ నాయకులు